# స్నేహబంధం

## స్వీయరచన జవాబులు

1అ. ఎలుక, తాబేలు, కాకి మంచి మిత్రులని ఎట్లా చెప్పగలరు? వివరించండి?

జ. ఎలుక, తాబేలు, కాకి మంచి మిత్రులు. అవి ఎప్పుడు కలిసి మెలిసి ఉండేవి. తమకు తెలియని , పరిచయం లేని అజ్ఞాత జీవి ఆయిన జింకను తమ మిత్రుడిగా కలుపుకున్నారు. అవి ఎప్పుడైనా సమస్య వస్తే కలిసి కట్టుగా సమస్యను పరిష్కరించుకునేవి. ఒకరికొకరు సహాయం చేసుకునేవి.

Brainbox learn easy

ఆ. ఈ కథవల్ల మీరు గ్రహించిన మంచి విషయాలు ఏవి?

జ. మిత్రులు అంటే ఎప్పుడు ఎటువంటి ఆపద వచ్చినా భయపడకుండా కలిసి ఆపద నుండి బయటపడే మార్గాన్ని ఆలోచించి అమలు చేసే వారు నిజమైన స్నేహితులు. కష్టాలు వచ్చినప్పుడు ఆ కష్టాలను, సమస్యను చూసి భయపడకుండా, ధైర్యంగా అపాయంలో కూడా ఉపాయాన్ని ఆలోచించి తప్పించుకోవచ్చును.

ఇ. సాధారణంగా పిల్లలు ఎట్లాంటి అపాయాలు/ఆపదలు ఎదుర్కొంటారు? ఇందుకోసం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

జ. సాధారణంగా పిల్లలు రోడ్లు దాటేటప్పుడు, సైకిల్ తొక్కేటప్పుడు ఎదురుగా వచ్చే వాహనాలను చూసి భయపడి దెబ్బలు తగిలిచుకుంటారు. తీర్థయాత్రలలో రద్దీగా ఉన్న స్థలాలలో పిల్లలు తప్పిపోతుంటారు. కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను ఒంటరిగా పోనివ్వకూడదు. వారి జేబుల్లో మన ఫోన్ నెంబర్ , ఇంటి అడ్రస్ రాసిన కాగితం లేదా విజిటింగ్ కార్డ్ పెట్టడం మంచిది.

ఈ. ఈ కథకు ఇంకే పేరు పెట్టవచ్చు? ఎందుకు?

జ. ఈ కథకు "మిత్రలాభం" అని పేరు పెట్టవచ్చు ఎందుకుకంటే జింక మరియు తాబేలు వేటగాడి చేతిలో చిక్కుకున్నప్పుడు మిత్రులవలననే ఆపద నుండి బయట పడ్డాయి కాబట్టి "మిత్రలాభం" అనే శీర్షిక తగినదే.